# మిస్ శారదాగారి పాలిసీ

హిమతశ్రీ



అదీ బ్రాంచి మేనేజర్ కారే చూసనే చూశాడు. కారాపి కి ౦కీలోంచి చెయ్యి జాపి.తొంగి చూసి "హ లో రావుగారూ" అన్నాడు. సైకిల్‌కి బ్రే క్ వేసి నిలబడి "హలో" అన్నాను.

"మిస్ శారదాగారి ాలిసీ...."

"యథాతథంగానే వ ందండీ."

"యు మీన్...."

"ఇంకా మళ్ళీ ఫోర్ లోకి రాలేదు."

"ఇంకా?"

"ఇంకా."

"సో సారీ...." ఎంతకష్టం వచ్చిందన్నట్టుగా ఓ సామ ఫ్ ౦తి సారీ పారేసి కారు తుర్రుమనిపించేడ బ్రాంచి మేనేజర్.

పది గజాలు పోయా ో లేదో ఫీల్డ్ ఆఫీసర్ మూర్తి లాంబ్రెట్ ్కి సడన్ బ్రేక్ వేసి "నమస్తే సార్" ౦న్నాడు.

"నమస్తే."

"మిస్ శారదాగారి పాలిసీ....?"

"ఇంకా మళ్ళీ అవ ల్లోకి రాలేదు."

"అరె" అని ్రున ముందుకి సాగాడు మూర్తి.

ఎదురుగా కాషియర్ దాసు వస్తున్నాడు దగ్గిరికి రాగానే ఓ చిరున వ్వు విసిరి "సార్, మిస్ శారదాగారి పాలి ..." అని అర్థవంతంగా నసిగాడు. సైకిల్ ఆపకుండానే "ఆఁ ఆఁ, ఇంకా అలా గే వుంది" అనేసి స్పీడుగా ముందుకి పో ానూ.

హోటల్లో కాఫీ తాగుదామనిపించి సైకిల్ హోటల్‌వైపు ళ్ళించాను. కాని అప్పుడే కాఫీ తాగి బ యటికివస్తూ వక్కపొడి వేసుకోటంలో ౦మగ్నుడైన అసిస్టెంట్ మేనేజర్ కని ంచాడు. చప్పున ముందుకి పోటోయాను.

"మాస్టారూ."

చేసేదిలేక సైకిలా ి ఓ చిరునవ్వు పెదవులమీద ధరించి "హలో సార్" అన్నాను.

"బాగున్నారా మిస ల్నేదో అడుగుదామని పిలిచాను. ఇంతల నేమర్చిపోయాను అ ....అదీ...." జ్ఞాపకం తెచ్చుకో సాగాడు.

"మిస్ శారదాగారి ..." చిరునవ్వుతో అన్నాను.

"ఆఁ — ఆఁ ... మిస్ శారదాగారి పాలిసీ....?" ఉత్కంఠతో చూశాడు నావైపు.

"ఇంకా పునరుద్ధరింప బడలేదు. థాంక్యూ" అని ముందుకి సాగాను.

ఈసారి నలుగురైదుగురు ఎల్లయిసీ బృందం ఎదురై నావైపు దృష్టుల్ని కేంద్రీకరించారు. చిరునవ్వులు చిందించారు. మర్యాదగా చెయ్యి ఊపాను. అదృష్ట వశాత్తూ వాళ్ళకీ నాకూ మధ్య రోడ్డుకి ఎండవైపున ఓ మలుపు వుంది. సైకిల్ అటు తిప్పబోయాను.

"సార్" కోరస్.

తప్పని సరిగా సైకిల్‌కి బ్రేక్ వేసి నిలబడ్డాను.

"మిస్ శారదాగారి పాలిసీ...."కోరస్.

"లాప్స్ అయింది గదండీ."

"ఇంకా రివైవ్ కాలేదా?"

"ఎబ్బే- అయేట్టులేదు" పెదవి విరిచాను.

"అలా అధైర్యపడకండి. పాలిసీ అన్న తరవాత లాప్సుకాదా, లాప్సయిన పాలిసీ రివైవ్ కాదా. కష్ట సుఖాలు పాలిసీలకి కాక మనుషుల కొస్తాయా?" అన్న

భావాలు ఆ ఎల్లయిసీ బృందంవారి ముఖాల్లో తాండవించాయి.

"అహఁ-ఎందుకు కాదండీ- కొంచెం టైం పడుతుంది, అంతే." అని అభయమిస్తూ, ఆ బృందం తమదారిన ముందుకి సాగిపోయింది.

మరి కొంతదూరం పోయేసరి మా పాత విద్యార్థి, ఎల్లయిసీ స్టెనో అయిన ప్రకాశం కనిపించాడు. ఆ కళ్ళలోని ప్రశ్నార్థకం చిరపరిచితమైందే -- అనుమానమేముందీ!

"సార్, మిస్ శారదాగారి ..." అని అతను ప్రారంభించకముందే, 'ఇంకా రివైవ్ కాలేదోయ్" అనేసి ముందుకి దూసుకుపోయాను.

సాయంత్రం అయిదూ ఆరు మధ్య నేను తరుచు ఆ రోడ్డుమీద పోను. వెళ్ళటం సంభవిస్తే ఈ ప్రశ్నల జోరు తప్పదు. ఆ జోరుకీ హోరుకీ కాస్త తిక్కరేగితే, మిస్ శారదాగారి ఎల్లయిసీ పాలిసీనించి పి. ఎమ్. గారి హోమ్ పాలిసీ దాకా చైతన్య స్రవంతి ధోరణిలో ప్రతి విషయం గురించీ దుమ్మెత్తిపొయటం నాకో దురలవాటు. ఇదంత ఆరోగ్యకరం కాదు కనుక ఆ పరిస్థితినించి తప్పించుకోవాలని తాపత్రయం. అయితే మా ఎల్లయిసీ మిత్రులకి ఇదంతా ఏం తెలుసు! వాళ్ళలో చాలామంది నాకు మిత్రులు, పరిచయస్థులో, పాత విద్యార్థులో కనుక వాళ్ళందరూ నాకు హితైషులు. శ్రీమతి ఇందిరాగాంధి ఫారిన్ పాలిసీ గురించి వాళ్లకేమైనా తెలుసో తెలీదోగాని, శారదాగారి పాలిసీ వివరాలు మాత్రం క్షుణ్ణంగా తెలుసు. ఎలా తెలుసంటారా? ( ) ఎల్లయిసీ ఉవాచ. "యోగక్షేమం వహామ్యహమ్!" తథాస్తు. అదే కథ!.

మిస్ శారదాగారంటే ఎవరో కాదు. స్వయానా మా మరదలు, అంటే మా శ్రీమతిగారి అనుంగు చెల్లెలు. ఆమె ప్రజాసేవిక, అంటే డైరెక్టుగా కాదు-ప్రభుత్వోద్యోగం ద్వారా. ప్రభుత్వం ప్రజలదే కనుక ప్రభుత్వ సేవే ప్రజాసేవకద. ప్రజాసేవిక అంటే ఏ ముఖ్యసేవికో అనుకునేరు! కోసీనది వరదలా, ఈశాన్య ఋతుపవనంలా, వాఙ్మయ సర్వస్వాన్నీ దాటిగా అనర్గళంగా కాహళ హాళాహాళి చేసే ఉద్యోగం. ఓ దుర్ముహూర్తాన ఓ ఏజంటు మాటకాదనలేక మొహమాటంతో ఆమె అయిదువేలకో ఎండౌమెంట్ పాలిసీ తీసుకొంది. ఆ ప్రీమియం మా ఊరి ఆఫీసులోనే చెల్లించాలి; అయితే ప్రభుత్వం ఈ విషయం లక్ష్యపెట్టక ఆమెని ఎక్కడెక్కడికో దూరదూరాలకి ట్రాన్స్ ఫర్ చేస్తుంటుంది. అందువల్ల ప్రీమియం నోటీసులు అందవు. మీదు మిక్కిలి తనకో పాలిసీ అనేది వుందనీ, దాన్ని ఆర్నెల్లకోసారి ప్రీ మి య ం ద్వారా పరామర్శించాలనీ ఆమెకి సాధారణంగా తట్టదు. ఎప్పుడో ఫ్లాష్‌లా ఆ ఊహ మనసులో తళుక్కుమంటే, మర్నాడో, ఆ మర్నాడో మా శ్రీమతికో మూడు పేజీల లేఖ వస్తుంది. దానికి తాజాకలంగా "ప్రీమియం కట్టాలనుకుంటా" అనే అర్థ స్వగతవాక్యం ఒకటి ఉంటుంది. దానికి టీకాతాత్పర్యసహిత వ్యాఖ్య "బావని ప్రీమియం పే చెయ్యమని చెప్పవలసింది" అని.

రెండేళ్ళక్రిందట అలాంటి లేఖ ఒకటి వచ్చింది కాబోలు, "శారద ప్రీమియం చెల్లించాలండీ" అంది మా ఆవిడ.

"చెల్లిద్దాం" అన్నాను. "రేపటికి వాయిదా వెయ్యటానికి వీలున్న ఏ పనినీ ఇవాళ చెయ్యొద్దు" అనే పార్కిన్ సన్ సూత్రానికి నేను బద్ధుణ్ణి. అందువల్ల ఈ పనిని వాయిదావేస్తూ వచ్చాను. ఎల్లయి సీ ఆఫీసుకు వెళ్ళాలంటే పని కట్టుకువెళ్లాలి. అది నా దారిలో లేదు. అందువల్ల అలా ఆ పని వాయిదా పడుతూనే వచ్చింది.

"శారద ప్రీమియం కట్టారా?" అంది మా ఆవిడ ఓ రోజు హఠాత్తుగా.

"రేపు."

"ఇంకా ఏం రేపండీ? ఎన్నాళ్ళాయె మీకు చెప్పి!"

"ఏదీ, తీరటం లేదు."

"ఆఁ - ఏదో సాకు. ఎన్నిసార్లు చెప్పాను!" విసుక్కొంది.

ఇది అబద్ధమని నాకు తెలుసు. ఎందుకంటే ఈ విషయం ఆమెకే గుర్తుండదు. రావలసిన డబ్బు విషయాలు గుర్తున్నట్టు చెల్లించవలసినవి ఆవిడకి గుర్తుండవు మరి

"ఒక్కసారేగా చెప్పావు" అన్నాను.

"చాల్లెండి. ఎక్కడ వింటుంటారో! నెత్తి నోరూ మొత్తుకొని పోరు పెడుతున్నా ఒక్కసారె చెప్పానట! ఇవాళైనా కట్టండి." చిరుకోపంతో బీరువావించి డబ్బుతీసి బల్లమీద పడేసింది.

డబ్బు జేబులో వేసుకొని బయల్దేరాను. ఇవాళ తప్పదు. పదిన్నరకిగాని ఎల్లయిసీ స్టాఫ్ పనిచెయ్యటం ప్రారంభించరు. పదింటికి వాళ్ళందరూ మూకుమ్మడి ప్రార్థనచేస్తారు (భగవంతుడు ఎల్లయిసీని కంప్యూటర్లనించి కాపాడుగాక!) పది దాటి కాలేజికిపోతే ప్రిన్సిపల్ గారు లేట్ రిజిష్టర్‌లో సంతకం పెట్టిస్తారు. మా పూర్వవిద్యార్థి ప్రకాశం ఎల్లయిసీలో స్టెనో. అతను కనిపిస్తాడేమో, డబ్బు అతనికిచ్చి పోవచ్చనే ఆశతో ఎల్లయిసీ దారిన వెళ్ళాను. కాని అతను కనిపించ లేదు. రీసెస్‌లో వద్దామని వెళ్ళిపోయాను. రీసెస్‌లో ఏదో మీటింగ్ వేశారు. ఓ విద్యార్థిని బతిమాలి కాగితంమీద వివరాలు రాసి ప్రీమియంకట్టి రమ్మని పంపాను. ఓ గంటలో అతను తిరిగొచ్చి రసీదిచ్చాడు. "అమ్మయ్య" అనుకుని యథాలాపంగా రసీదు చూశాను. అది మామూలు రసీదులా లేదు. కుతూహలంతో చదివాను.

"ఈ క్రింది వివరముల ప్రకారము చెల్లించిన పైకం ముట్టినది. మరియు సదరు పైకమును అనామతులో నుంచడమైనది. పైకము జమ చేయతగియున్న యెడల జమపరచి పక్కా రసీదు జారీ చేయడమగును."

ఇదేమిటి, అనామతులో ఉంచడమేమిటి? అనామతులో ఉంచటానికి అరడజను కారణాలు ఆ రసీదులోనే ముద్రి

తమై ఉన్నాయి. అందులో ఏ వర్తి స్తుందో తెలియదు. పైగా, కొన్నిటికి అర్థంకూడా తెలియలేదు. ఒక కారణం—

"ప్రీమియం తాలూకు ఏ రదలా సొమ్ము అయినందున" అని ఉంది. దీని అర్థమేమిటో! ఇదేదో వెంటనే తెలుసుకో వలసిందే. ఓ గంట ముందు వెళ టానికి పర్మిషన్ తీసుకొని ఎల్లయిసీ ఆఫీసుకి వెళ్లాను.

ప్రకాశం కనిపించాడు.

"నమస్తే సార్. ఏమిటిలా వచ్చారు!"

అతనికి రసీదు చూపించాను.

"ఈమె మా సిస్టర్ ఇన్‌లా. కాస్త ఈ విషయం చూడు ప్రకాశం."

అతను నన్ను ఈ పాలిసీకి సంబంధించిన స్టాఫ్ అసిస్టెంట్ దగ్గరికి తీసుకువెళ్లి, పరిచయంచేసి, ఫైల్ తీయించాడు.

"అరెరెరె...." చూస్తున్న ఫైల్ అలాగే వదిలేసి ఆ అసిస్టెంట్ నా వైపు కొంచెం జాలిగా చూశాడు.

ఏమిటన్నట్టు నే నతని కళ్ళలోకి చూశాను ఆతృతగా.

"జస్ట్ ఒక్కరోజు, విన్నవాళ్ళు ఎంత బాగుండేది. అరెరెరె...."

"ఏమైందండీ!"

"ఏముందీ! విన్నటితో ఆర్నెల్ల గడువు దాటి పాలిసీ లాప్సు అయిపోయిందండీ - అరెరెరె...."

"లాప్సు అయిందా!" అని నీరసంగా అన్నాను.

"అయితే ఏం లెండి. రివైవ్‌చేద్దాం. మిస్ శారదాగా రిక్కడున్నారా!"

"ఊఁహుఁ."

"పోన్లేండి. ఇవిగో ఈ ఫారంలో ఫిలప్‌చేసి బందర్లో మా డివిజనల్ ఆఫీసుకు పంపమని లెటర్ రాయండి" అంటూ డ్రాయర్లోంచి ఏవో కాగితాలుతీసి నా కిచ్చాడు.

"ఆ పని చెయ్యండి సార్. థాంక్స్ మూర్తీ" అన్నాడు ప్రకాశం. నేను సెలవ తీసుకున్నాను.


ఇంతలో అసిస్టెంట్ మూర్తికి అకస్మాత్తుగా ఏదో సందేహం కలిగి ఫైల్ మళ్లీ చూసి "జస్ట్ ఉండండి. అయిదు వేలేగా. శర్మగారూ అయిదువేల పాలిసీ లాప్సు అయితే, రివైవల్‌కి షార్ట్ మెడికల్ రిపోర్ట్ అవసరం లేదుగా!" అని పక్కన కొంచెం దూరంలో కూర్చున్న ఇంకో అసిస్టెంట్‌ని అడిగాడు. అతను తలెత్తి నా వంకోసారి పరకాయించి చూసి "ఎవరిది పాలిసీ!" అన్నాడు తాపీగా.

"వీరి సిస్టరిన్లా - మిస్ శారదగారని."

"ఓహో! పర్సనల్ స్టేట్‌మెంట్ ఆఫ్ హెల్త్ చాలు" అన్నాడు.

నమ్మకోట మేమిటి! కట్టిందాంట్లో కాస్తయినా తిరిగొస్తుందా. అంతా గంగలో కలిపినట్టేనా!" అని ఆవిడ రుసరుస లాడింది.

ఎల్లయిసీ అంటే ఏమిటి ఈవిడ అభిప్రాయం! "యోగక్షేమం వహామ్యహం" అనే బ్రహ్మాండమైన ఆశయంతో అది స్థాపించబడట మేమిటి, పాలిసీ దైవికంగా లాప్సు అయిందికదా. పాలిసీ హోల్డర్‌కి దక్కనియ్యకుండా ఆ కట్టినడబ్బు అదీ కాజెయ్యటానికి చూస్తుందని ఈమె అనుకోట మేమిటి! సరే. పాలిసీ రివైవ్ అయినతరవాత కొంచెం బుద్ధి చెప్పొచ్చులే అని నేను మాట్లాడక ఊరుకొన్నాను.



మూర్తి నా కిచ్చిన కాగితాలు మళ్ళీ తీసుకొని వేరే కాగితాలిచ్చాడు. ఎక్కడ సంతకం పెట్టాలో గుర్తులు పెట్టాడు. ఆయనకి కృతజ్ఞతచెప్పి ఇంటిదారి పట్టాను.

మా శ్రీమతి అడక్కుండానే "ప్రీమియము కట్టానుకాని పాలిసీ లాప్సయిందట. ఈ ఫారంలో పూర్తిచేసి పంపితే పునరుద్ధరించటం ఆలోచిస్తార్ట. ఇవి శారదకి పంపు" అన్నాడు గుక్కతిప్పుకోకుండా.

"అయింది, ఇలాంటి పనేదో చేస్తారని అనుకుంటూనే ఉన్నా. అదో పిచ్చి పక్షి కాకపోతే ఐదువేల పాలసీకి మిమ్మల్ని

పాలిసీ పునరుద్ధరించారని మా శారద నించి ఎప్పుడెప్పుడు ఉత్తరం వస్తుందా అని ఎదురుచూస్తున్న నాకు కొంచెం ఆశాభంగం ఎదురయింది. ఉత్తరం రానే వచ్చిందికాని అందులోని విషయం కొంత అసంతృప్తి కలిగించింది. బందరు ఎల్లయిసీవారు తనని ఓ డాక్టర్ దగ్గిర హాజరు కావలసిందని రాశారట. అది నిజంగా అవసరమేమో అనిరాసింది. అసిస్టెంట్ మూర్తి గారి నడిగాను. "దానివల్ల ఇబ్బందేముంది! హాజరు కమ్మనండి" అని ఆయన సలహా ఇచ్చాడు. "అవసరమేంట" అని జవాబు రాశాను.

మరి కొంతకాలం గడిచింది. "కొలతలు రీచెక్ చెయ్యటానికి మళ్ళీ డాక్టర్ దగ్గిరికి హాజరుకమ్మని రాశారు ఇదేమిటి?" అని శారద ఎంక్వయిరీ చేస్తూ ఉత్తరం రాసింది.

ఎల్లయిసీకి వెళ్ళాను.

"ఏమండీ మిస్ శారదగారి పాలిసీ మళ్ళీ ఫోర్స్‌లోకి వచ్చిందా?"

"ఎక్కడండీ, డాక్టర్ రిపోర్ట్ పంపాక మళ్ళీ కొలతలు రీచెక్ చేయించవలసిందని రాశార్ట. ఏమిటీ గొడవ?"

మూర్తిగారి దగ్గిర ఇంకా ఇద్దరు ముగ్గురుఅసిస్టెంట్లు గుమిగూడారు.వాళ్ళలో వాళ్లు కన్సల్ట్ చేసుకొన్నారు.

"మరేం లేదండీ. కొలతల్లో ఏదో తేడావచ్చి ఉంటుంది. ముఖ్యంగా బరువు విషయం కొంచెం జాగ్రత్తగా చూసి వెయ్యమనండి" అని వాళ్ళందరూ సలహా ఇచ్చారు.

అదే రాశాను. ఎందుకైనా మంచిదని కొలతలు నోట్ చేసుకోవలసిందని కూడా రాశాను.

ఆ తర్వాత కొంతకాలానికి ఓరోజు సాయంత్రం ఇంటికి రాగానే మా శ్రీమతి "ఏమండోయ్. మీకో శుభలేఖ వచ్చింది" అని ఓ కవరిచ్చింది. చూస్తూనే "ఇదేం శుభలేఖ?" అన్నాను.

"అదే శుభలేఖ. చదవండి. శారదకి వస్తే మీకు రీడైరెక్టు చేసింది."

చదువుతుంటే ముఖం నల్లబడిపోయింది.

"పార్టు మెడికల్ రిపోర్ట్లూ, రీచెక్ చేసిన కొలతలూ మాకు అందినవి. వాటిని పరిశీలించిన అనంతరం ఈ పాలిసీ పునరుద్ధరణ విషయం ఒక సంవత్సరంపాటు, అంటే యీ తేదీనుంచి పన్నెండు నెలలు ఆలోచించ కూడదని మేము నిశ్చయించినాము. ఒక సంవత్సరం తరవాత మీరు మళ్ళీ మాకు రాస్తే, పాలిసీ పునరుద్ధరణకు కావలసిన కొత్త ఆవశ్యకతలేమిటో మీకు తెలియచెయ్యగలము" ఇవే అనేక శుభలేఖార్థాలు!

మర్నాడు ఎల్లయిసీ ఆఫీసులో అంతా నాతోపాటు విచారించారు. ఇంతమంది బలగం ఉండీ ఒక్క పాలిసీ పునరుద్ధరించలేక పోయాం అని చింతించారు. బ్రాంచి మేనేజర్ కూడా శృతి కలిపాడు. ఆయన నా క్లాస్‌మేట్ కనుక, ఇంకో మెట్టు పైకిపోయి "సంవత్సరం కానీండి, ఈ పాలిసీని పునరుద్ధరించకపోతే నేను బ్రాంచి మేనేజర్నే కా"నని ప్రతిజ్ఞచేశాడు. నాకు చాల సంతోషం వేసింది. "అమ్మాయ్, నువ్వేమీ ఆదుర్దా పడకు, ఇక్కడ ఎల్లయిసీ అంతా మనపక్షమే. నెక్స్ట్ ఇయర్ నీ పాలిసీ అమల్లోకి వచ్చితీరుతుంది" అని రాశాను.

సంవత్సరమూ, మరికొన్ని నెలలూ గడిచాయి. పాలిసీ జ్ఞాపకాల అడుగున పడిపోయింది. దసరాకి శారద వచ్చినప్పుడు గాని ఈ విషయం గుర్తుకి రాలేదు.

"శారద డబ్బేమైనా ఇస్తారేమో ఆ ఎల్లయిసీలో కనుక్కోండి" అంది మా శ్రీమతి.

"వన్‌థర్డ్ ఇచ్చేస్తార్టక్కయ్యా" అంది శారద.

"వన్‌థర్డా!" అన్నాను ఆశ్చర్యంగా.

"అవును బావా. ఈ మధ్యే రాశారు. ఇదిగో ఉత్తరం. నీకు చూపించుదామని తెచ్చా" అని హేండ్‌బాగ్‌నించి ఓ ఉత్తరము తీసిచ్చింది శారద, చదివాను.

"మీ పాలిసీ లాప్సయి చాలాకాలం అయింది. మీ దగ్గిర్నించి ఉత్తరమేమీ లేదు. అందువల్ల దీన్ని పెయిడ్ అప్ చేస్తున్నాం. మీరు చెల్లించిన ప్రీమియంలు, అన్ని లెక్కకట్టి, అందులో రెండూ బై మూడు వంతులు మాత్రమే మేం మినహాయింపుకొని మిగతా వన్‌థర్డ్ అంతా మీకు గడువు తేదీన చెల్లించగలం."

"ఆ డబ్బు రావాలంటే ఏంచేయాలో" అంది శారద.

"తలకిందులుగా తపస్సు చేయాలి" అంది శ్రీమతి విసురుగా.

నాకు నిజంగా ఎల్లయిసీ మీద కోపం వచ్చింది. ఆఫీసుకి చరచర వెళ్ళాను. దారిలో ఎదురైన స్టాఫ్ అంతా "సార్ మిస్ శారదాగారి...." అంటూనే ఉన్నారు. నేనెవరికీ జవాబివ్వకుండా బ్రాంచి మేనేజర్ దగ్గిరికి వెళ్ళి ఆ లేఖ ఆయన బల్లమీద పడేసి "చూడండి స్వామీ. మీ ఎల్లయిసీ అఘాయిత్యం" అన్నాను. ఆయన అది చదివి చిరునవ్వు నవ్వి,

"లాప్సు అయిందికదా. అందుకని పెయిడ్ అప్ చేద్దామని రాసివుంటారు" అన్నాడు చాలా తేలికగా.

"అసలు పాలసీలాప్సు అవటమేమిటండీ నాకు తెలియక అడుగుతా. నేనూ పాలిసీహోల్డర్నే; నాకూ పోలిసీలున్నాయి. మీ ఎల్లయిసీవి కావు. అంతకి ముందున్న గొప్పగొప్ప ప్రైవేట్ కంపెనీలవి. ఆ పాలిసీలు లాప్సుకు అతీతం. దే ఆర్ ఇమ్యూన్ ఫ్రం ది డాక్ట్రిన్ అఫ్ లాప్స్. అవి ఆటోమాటిక్ పాలిసీలు—"

"ఆటోమాటిక్ పాలిసీలా!" అన్నాడు బ్రాంచి మేనేజర్ నవ్వువి పెదవుల మధ్య బిగబట్టి.

"దే ఆర్ ఆటోమాటిక్ ప్రీమియం అడ్వాన్స్ పాలిసీస్-ఫర్ యువర్ ఇన్‌ఫర్మేషన్. మీ ఎల్లయిసీ వాళ్ళకి ఆ పేరే తెలియక పోవటంలో ఆశ్చర్యం లేదు. ఈస్ దిస్ ఎల్ల/యిసీ ఆర్, విల్ ఐసీ?" వాటర్ మార్క్ డేంజర్ లెవెల్ దాటుతోంది. బ్రాంచి మేనేజర్ భుజం మీద చెయ్యేసి "డోంట్ బి ఎక్సయిటెడ్,రావ్" అన్నాడు.

నేను కొంచెం తగ్గి "ఈ బూజుపట్టిన లాప్సు సిద్ధాంతం పనికి రాదండీ," అన్నాను.

"నేనూ మీ పక్షమే. ఎల్లయిసీ బొంబాయికి ఈ విషయం గురించి మీ సిఫారసు అందచేస్తాను" అన్నాడు మేనేజర్ నవ్వుతూ.

నాకూ నవ్వొచ్చింది.

"సరే, ఈ పాలిసీ భవిష్యత్తేమిటి?" ఆయన ఫైల్ తెప్పించి చూశాడు.

"శారదాగారికి ఆ మధ్య ఏమైనా ఆరోగ్యం సరిగా లేదా?"

"బాగానే వుండే. మూడు నాలుగేళ్ళ క్రితం అప్పెండిసైటిస్ వస్తే ఆపరేషన్ అవసరమైంది. అంతే."

"ఆహా-అలా చెప్పండి. అందుకే మెడికల్ రిపోర్ట్ అడిగారు. వెయిట్ తగ్గటం వల్ల పాలిసీ పునరుద్ధరణ జరగలేదు. అమ్మాయి ఇక్కడ వుందా?"

"ఉంది."

"ఇంకేం. కొత్త ఫారం పూర్తి చేయించండి. ఇదిగో, ఈ మొత్తం ప్రీమియం బాకీ, ఆఫీసులో చెల్లించండి. డాక్టరు గారికి ఫోన్ చేస్తాము. ఇవాళే ఆమె దగ్గిరికి వెళ్ళి రిపోర్ట్ పూర్తి చేయించండి' అన్నాడు. సరేనన్నాము. ఆయన ఫారాలు తెప్పించి ఇస్తూ "విష్ యూ బెస్ట్ ఆఫ్ ది లక్" అన్నాడు. మేనేజర్‌గారి గదినుంచి వస్తుంటే అందరూ ప్రశ్నార్థకాలతో నా వైపు చూడసాగారు. వాటి అర్థం "మిస్ శారదగారి.." పెదవి విరిచి 'ప్చ్' అన్నట్లు సజ్ఞ చేస్తూ బయటికి జారుకున్నాను.

దురదృష్టం కొద్దీ ఆ డాక్టరు ఆ రోజు ఊళ్లో లేదు. మర్నాడు సెలవు లేదనీ, అక్కడ డాక్టర్‌చేత రిపోర్ట్ పంపిస్తాననీ మా శారద వెళ్ళిపోయింది. ప్రీమియం బాకీ ఆఫీసులో చెల్లించాను.

ఆ తర్వాత కొద్ది రోజులకే ఆమె దగ్గిర్నించి నిరుత్సాహ పూర్వకమైన ఉత్తరం వచ్చింది. బరువు కొంచెం పెంచి వెయ్యమని డాక్టర్నడిగితే ఆమెగారు ముక్కచివాట్లు పెట్టిందట. వాటిని డైరెక్టు స్పీచ్‌లో డిస్పాచ్ చేసింది.

"బరువు పెంచి వెయ్యాలా! అమాటంటానికి నోరెట్లా వచ్చింది తల్లీ. పూచిక పుల్లల్లా వున్నావు. నీ ఆరోగ్యం విషయంలో ఎల్లయిసీకి తప్ప ఇంకెవరికీ పట్టి వట్టు లేదే. వాళ్ళు నీ పాలిసీ ఎందుకు పునరుద్ధరించ లేదనుకుంటున్నావు? ముష్టి ఐదువేలకి లోభించా? యోగక్షేమం వహామ్యహమ్! ఆ విధంగా నన్నా నువ్వు ట్రీట్‌మెంట్ తీసుకుని కాస్త బొద్దుగా, ఆరోగ్యంగా కలకల్లాడు తూంటావని వాళ్ల ఉద్దేశం. బరువెక్కువ వెయ్యాల్టా! ట్రీట్‌మెంట్ ఇస్తా తీసుకో. బ్రహ్మాండమైన ఇంజక్షన్లు కొత్తగా వచ్చాయి. రెణ్ణెల్లపాటు తీసుకో. బాంబే డైయింగ్ షో రూంలో బొమ్మలా తయారవుతావు. ఎల్లయిసీ వాళ్ల ముచ్చట పడి బోనస్ కూడా ఇస్తారు!"

వచ్చే వారం నుంచీ ట్రీట్‌మెంట్ ప్రారంభిద్దామను కొంటున్నానని శారద తన నిశ్చయాన్ని తెలియ చేసింది. ఆ ఉత్తరం చదివి మా శ్రీమతి తాడిప్రమాణాన లేచింది.

"మీ ఎల్లయిసీకీ మీకో నమస్కారం. ట్రీట్‌మెంటూ వొద్దు, ఏమీ వొద్దు. లావు పెరగటం మొదలైతే ఇహ తగ్గదు. దాన్నించి డయబిటీస్, డయబిటీస్ నించీ బ్లడ్‌ప్రెషర్-బ్లడ్‌ప్రెషర్ నించి."

నాకు వొళ్లు మండింది.

"నువ్వా డాక్టర్, ఆమెగారా?" అన్నాను.

"డాక్టర్లకేం, ఏదో చెబుతారు. ట్రీట్‌మెంటూ వద్దు, వల్లకాడూ వద్దని ఇవాళే రాసేస్తా" అందామె.

హతాశుడినయినాను. నా కోపం భీమా చేయించిన ఏజంట్ మీదికి మళ్ళింది. హుటాహుటి ఆయన దగ్గిరికి వెళ్లాను.

"ఏమండీ, మా శారద పాలిసీ తీసుకొన్నప్పుడు వెయిట్ ఎంత వేశారు?"

ఆయన కొంచెం తెల్లబోయి కాగితాలు తిరగేసి "వంద పౌన్లండీ. ఏం, ఎందుకు?" అన్నాడు.

నాకు అరికాలి మంట నెత్తికెక్కింది.

"ఎందుకేమిటి. దాని మూలానే లావైయిన పాలిసీ రివైవ్ కాలేదు. పాలిసీ


ఫోన్: 77087

## కృష్ణా మెటల్ స్టోర్స్

గవర్నరుపేట సెంటరు; **విజయవాడ-2**

ప్రొ॥ రావి పిచ్చయ్య

కృష్ణాజిల్లాకు ప్రిస్టేజి ప్రెషరు కుక్కర్లకు ఆథరైజ్డు డీలర్స్

మా వద్ద

ప్రిస్టేజ్ ప్రెషర్ కుక్కర్లు, రాగి బాయిలర్లు, స్టెయిన్‌లెస్ స్టీలు సామాన్లు

సరసమైన ధరలలో, సులభ వాయిదాల పద్ధతిలో లభించును.

డిశంబరు నెల జ్యోతిలో...

సిల్వర్ జూబ్లీ
సరాగమాల పోటీ 25

బహుమతులు రు. 1890

చిత్రాలు:

దొరబాబు
ఆడపిల్లల తండ్రి
పుట్టింటి గౌరవం

పత్రాలు వెంటనే పంపవచ్చు

V. A. K. Ranga Rao
'Ram Mahal'
Pycrofts Gardens
Madras—600 006.

వొస్తుందని ఆశపడి గొచ్చు వెయిట్ వేయించారు. అసలావిడ తొంభయి ఐదు కూడా లేదు'' అన్నాను వడదడ.

''అదేమిటి సార్. నేను వేయించే దేమిటి? రెండు గడియారాలు ఒక్క టైమునే చూపిస్తాయా? అలాగే రెండు వెయ్యింగ్ మెషీన్లూ--'' నవ్వుతూ అన్నాడతను.

చప్పున నాకో ఆలోచన కలిగింది. ఆ డాక్టర్‌గారి పేరడిగి తీసుకొన్నాను. ఆమె మేనేజర్ సిఫారసు చేసిన డాక్టరే.

ఆ తర్వాత ఓ ఆదివారం శారదని రమ్మని రాసి, ఇద్దరం ఆ డాక్టరుగారి దగ్గిరికి వెళ్లాం. ఆమె మెషీన్ ఎక్కగానే అది కిరకిరలాడి ముల్లు మూడు పొర్లు గింగరాలు తిరిగి నూట పాతికమీద ఆగుదామా వొద్దా అని తటపటాయించి నూట ముప్పయి దరిదాపుల ఆగింది.

నా సంతోషానికి మేరలేదు.

కాగితాలు తీసుకొని బ్రాంచి మేనేజర్ గారి ఇంటికి వెళ్ళాను. అక్కడ మా మరో మిత్రుడు డెవలప్‌మెంట్ ఆఫీసరు ఆయనతో ఏదో మాట్లాడుతున్నాడు.

''నూటముప్పయి!'' అన్నాడు మేనేజర్ నోరు తెరిచి.

''అధికస్య అధికంఫలం'' అన్నాను నవ్వుతూ.

''ఓవర్ వెయిట్. ఇంకో సంవత్సరం ఆగాలి.'' అన్నాడాయన గట్టిగా నవ్వుతూ.

హతోస్మి. ''ఇహ నావల్ల కాదు బాబూ.''

డెవలప్‌మెంట్ ఆఫీసర్ నా చేతుల్లోంచి కాగితాలు తీసుకొన్నాడు.

''నేనివాళ బందరు వెడుతున్నా లెండి. నేను సరిచేసుకొస్తా. రేపు లేదా ఎల్లుండి పొద్దునకి మీ పాలిసీ పునరుద్ధరించినట్టు మీకు కాగితం వస్తుంది'' భరోసా ఇచ్చాడతను.

ఇంటికి వచ్చి ఆ సంతోష వార్త చేరవేశాను.

''అయిదేళ్ళకి వాళ్లు మనకి చెల్లించాలిసిన మొదటి వాయిదా కూడా డ్యూ అయింది బావా'' అంది శారద.

''మరి పాలిసీ తెచ్చావా? ఆ పనికూడా పూర్తి చేద్దాం.''

''పాలిసీ....పాలిసీ'' నసిగిందామె.

''ఏమైందమ్మా పాలిసీకి?''

''ఎక్కడో పోయింది. ఎంత వెతికినా కనబడ లేదు. డూప్లికేట్ ఇవ్వరూ?''

హతోస్మి!

''ఎందుకివ్వరు తల్లీ. పాలిసీలు పునరుద్ధరించటానికీ, డూప్లికేట్లు జారీ చెయ్యటానికీ కాకపోతే ఎల్లయిసీకి ఇంత స్టాఫ్ ఎందుకూ? నీలాంటి వాళ్లు లేకపోతే వాళ్ళ ఉద్యోగాలేంకాను? ఆలస్యమెందుకు. అప్లికేషన్ రాయి'' అన్నాను లేని నవ్వు తెచ్చుకొని.

పక్కనే వున్న లెటర్‌పాడ్ తీసి ''అప్లికేషన్ ఎలా రాయాలో? క్రింద సంతకం పెడుతున్నా. ఫిలప్ చేసి పంపించు బావా'' అని ఓ సంతకం కాగితం అడుగున గీకి పర్రున లెటర్‌పాడ్ నించి చింపి, బ్లాంక్ చెక్ ఇస్తున్న పోజులో, ఆ కాగితాన్ని నా కందచేసింది మా పాలిసీ హోల్డర్ మరదలు, నేనే ఎల్లయిసీ జనరల్ మేనేజర్ అన్న ధోరణిలో.

ఆ కాగితం భద్రంగా మడిచి జేబులో పెట్టుకొన్నాను.

మిస్ శారదాగారి డూప్లికేట్ పాలిసీ వేరే కథ!

